షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 233 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం, 05 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 233 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE July 05, 2024 PAGES : 8 PRICE : 3/-

## టీమిండియా ప్లేయర్లకు ప్రధాని అల్పాహారం

క్రికెటర్లను పేరుపేరునా అభినందించిన మోడీ



న్యూఢిల్లీ,జూలై4(షణ్ముఖవెలుగు): విండీస్-అమెరికా సంయుక్త ఆతిథ్యంగా జరిగిన పొట్టి కప్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా గురువారం ఉదయం స్వదేశానికి చేరుకుంది. ఈసందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది.

మిగతా 2లో..

# కేటాయింపులు పెంచండి

## రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

ఎపికి బడ్జెట్లో కేటాయింపులు పెంచండి

రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి

విభజన సమస్యలపైనా దృష్టి సారించండి

ప్రధాని మోడీ, కేంద్రమంత్రులకు సిఎం చంద్రబాబు వినతి

బిజిబిజీగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు



న్యూఢిల్లీ,జూలై4(షణ్ముఖవెలుగు): కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అరగంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన

మిగతా 2లో..

## జార్ఖండ్ సిఎంగా తిరిగి హేమంత్ సోరెన్

ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్



రాంచీ,జూలై4(షణ్ముఖవెలుగు): జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.

మిగతా 2లో..

## రాష్ట్రంలో టిడిపి హింసా రాజకీయాలు

రెడ్‌బుక్ పేరుతో టార్గెట్ చేసి దాడులు

రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్న టిడిపికి మూడింది

పిన్నెల్లిని జైలులో పరామర్శించిన జగన్

అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శలు



నెల్లూరు,జూలై4(షణ్ముఖవెలుగు): రాష్ట్రంలో టీడీపీకి ఓటు వేయలేదని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. శిశుపాలుని మాదిరిగా చంద్రబాబు పాపాలు పండుతున్నాయి. రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రెడ్ బుక్ పేరుతో టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు.. ఇలాంటివి వెంటనే ఆపాలని వైఎస్ జగన్ హెచ్చరించారు. గురువారం వైఎస్ జగన్ నెల్లూరు జిల్లాలో జైలులో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టారు. పిన్నెల్లిపై హత్యానేరం మోపారు. కారంపూడి సీఐని పిన్నెల్లి కనీసం చూసిన దాఖలాలు కూడా లేవు. మే 14న ఘటన జరిగితే.. మే 23న హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిజంగా దాడి జరిగితే ఆ మరుసటి రోజు కేసు ఎందుకు పెట్టలేదు?. ఒక్క పిన్నెల్లిపైనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇలానే దాడులు కొనసాగుతున్నాయి. ప్రజలకు మంచి చేసే రాజకీయాలు చేయాలి కానీ.. దౌర్జన్యం కాదని వ్యాఖ్యానించారు. టీడీపీకి ఓటు

మిగతా 2లో..

## ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

8నుంచి రష్యా, ఆస్ట్రియాల్లో పర్యటన

ప్రధాని పర్యటనప విదేశాంగశాఖ వెల్లడి



న్యూఢిల్లీ,జూలై4(షణ్ముఖవెలుగు): ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర

మిగతా 2లో..

## వైసిపి ఆఫీసుల కూల్చివేతపై హైకోర్టుల విచారణ

చట్టబద్ధంగా నడుచుకోవాలని ప్రభుత్వానికి సూచన

రెండు నెలల్లోగా అనుమతులపత్రాలు ఇవ్వాలని వైకాపాకు ఆదేశం

అమరావతి,జూలై4(షణ్ముఖవెలుగు): వైఎస్ఆర్‌సీపీ ఆఫీసుల కూల్చివేత విషయంలో చట్ట నిబం

మిగతా 2లో..



## తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు

నెల్లూరు, కడప లేఅవుట్ల అనుమతుల్లో ఎలవకతవకలు

మీడియా సమావేశంలో మంత్రి నారాయణ



అమరావతి,జూలై4(షణ్ముఖవెలుగు): తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నారాయణ అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'నెల్లూరు,

మిగతా 2లో..



## నీట్ పరీక్షను రద్దుచేయెద్దు

సుప్రీంలో పిటిషన్‌వేసిన 56మంది ర్యాంకర్లు

8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జూలై4(షణ్ముఖవెలుగు): నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్దార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు

మిగతా 2లో..

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న లోకేశ్

అమ్మవారికి సారె సమర్పణ..

గుంటూరు,జూలై4(షణ్ముఖవెలుగు): మంత్రి నారా లోకేశ్ గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో పర్యటించారు. కంఠంరాజు కొండూరులోని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. ఆ తర్వాత అక్కడ నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణాలను లోకేశ్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై ధర్మకర్తలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మహంకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం మెరుగైన రోడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు.



## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక విభాగం

యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు

వందరోజుల ప్రణాళికతో ముందుకు

తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు

లోతుగా చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ

నిర్మూలనకు కఠినంగా వ్యవహరిస్తామన్న హోంమంత్రి అనిత



అమరావతి,జూలై4(షణ్ముఖవెలుగు): గంజాయి కట్టడికి కఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఠిన చర్యలకు దిగుతోంది. గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సమావేశమై చర్చించింది.. బోర్డర్లల్లో చెక్ పోస్టులను పటిష్టం చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. గంజాయి సాగుని అరికట్టేలా చర్యలు చేపట్టాలని మంత్రులు అన్నారు. గంజాయి సాగు చేసే పేదలు, గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది కేబినెట్ సబ్ కమిటీ.. ఇగంజాయి సాగు చేయాలని గిరిజనులను కొందరు ప్రోత్సహిస్తున్నారని మంత్రి అనిత మండిపడ్డారు.. పేద గిరిజనులు కాఫీ సాగు వైపు కాకుండా.. గంజాయి సాగు వైపు మళ్లించేలా కొందరు ప్రలోభాలకు గురి చేస్తున్నారని.. గత ప్రభుత్వం సెబ్ ఏర్పాటు చేసినా గంజాయితో పాటు ఇసుక, ఎర్ర చందనం

మిగతా 2లో..

## మమ్ములను తెలంగాణకు పంపండి

స్థానిక ఉద్యోగుల వినతి

అమరావతి,జూలై4(షణ్ముఖవెలుగు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. ఏపీకి చెందిన కొందరు ఉద్యోగులు తెలంగాణలో.. తెలంగాణకు చెందిన మరికొందరు ఉద్యోగులు.. ఆంధ్రప్రదేశ్‌లో విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు.. అయితే, సొంత ప్రాంతానికి వెళ్లడానికి వాళ్లు ఎప్పటి నుంచో ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.. తమను ఆంధ్రప్రదేశ్ నుంచి రిలీవ్ చేయాలని

మిగతా 2లో..

## బాలికపట్ల అసభ్య ప్రవర్తన

వైకాపా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్ట్

కోడుమూరు,జూలై4(షణ్ముఖవెలుగు): వైకాపాకు చెందిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తన ఇంట్లో పనిచేసే బాలికతో గతంలో ఆయన అసభ్యంగా ప్రవర్తించారు. దీనికి సంబంధించిన వీడియో కొద్దిరోజుల క్రితం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో నేడు కర్నూలులోని నివాసంలో ఉండగా రెండో పట్టణ పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. అనంతరం వైద్యపరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత సుధాకర్‌ను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశముంది.

## టీమిండియా ప్లేయర్లకు ప్రధాని అల్పాహారం

మొదటిపేజీ తరువాయి..

భారత జట్టు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయింది. ప్రధానితో కలిసి ఆటగాళ్లంతా అల్పాహారం చేశారు. ఈసందర్భంగా ప్రతీ క్రికెటర్‌ను మోదీ ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధాని నివాసం నుంచి వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరారు. భారత క్రికెటర్లు నేరుగా ముంబయికి వెళ్లారు. సాయంత్రం 5 గంటలకు రోడ్‌షో, అనంతరం వాంఖడే వేదికగా సన్మానం జరగనుంది. ఫైనల్ రోజున మోదీ స్వయంగా ఫోన్ చేసి ప్లేయర్లతో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు 11 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా వరల్డ్ కప్ నెగ్గింది. చివరిగా ఎంఎస్ ధోనీ నాయకత్వంలో వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అలాగే రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను దక్కించుకోవడానికి 17 ఏళ్లు పట్టింది. 7 ఏళ్ళ తర్వాత టీ20 వరల్డ్ కప్ గెలవడంతో దేశంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఢిల్లీలో అభిమానులు భారత క్రికెట్ జట్టుకు గ్రాండ్ గా స్వాగతం పలికారు. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న టీమిండియా జట్టు ఐటీసీ మౌర్య హోటల్‌లో ప్రత్యేకంగా కేక్ కటింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీని భారత క్రికెటర్లు కలిశారు. దాదాపు రెండు గంటల పాటు ఆటగాళ్లతో మోడీ సంభాషించారు. టీ20 ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపారు.

## జార్ఖండ్ సిఎంగా తిరిగి హేమంత్ సోరెన్

మొదటిపేజీ తరువాయి..

భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత జులై 7వ తేదీన ఆయన సీఎంగా ప్రమాణం చేయొచ్చని వార్తలు వచ్చాయి కానీ, నాటకీయ పరిణామాల మధ్య ఆయన జులై 4నే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జార్ఖండ్ ముక్తి మోర్చా పితామహుడైన హేమంత్ సోరెన్ తండ్రి, మాజీ సీఎం శిభు సోరెన్ హాజరయ్యారు.



## ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

మొదటిపేజీ తరువాయి..

తర్వాత మాస్కోను సందర్శించనుండటం ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 22వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు' అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్‌ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో దిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్‌తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

## తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

కడప లే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. వాటిపై కమిటీలు వేశాం. ఆ నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. తణుకులో టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయి. రూ.36 కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700 కోట్లకు పైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చింది. దానిపై పూర్తిగా చర్చించిన తర్వాత వివరాలు వెల్లడిస్తాం. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారిదే తప్పు. అర్బన్ అథారిటీ కడుతున్న ఇళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. సీఎం చంద్రబాబుతో చర్చించిన తర్వాత వాటిపై ముందుకెళ్తాం. గత ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సిన నిధులను దారి మళ్లించింది. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్ నుంచి రూ.5,300 కోట్లు తీసుకొచ్చాం. ఆ మొత్తం 2019 ఫిబ్రవరిలో మంజూరైంది. గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో వైకాపా ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లే ఖర్చు చేసింది. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవి. ఆ ప్రాజెక్టు గడువు పెంచమని లేఖ రాశాం. అమృత్-1, అమృత్-2 తాగునీటి ప్రాజెక్టుల నిధులు కూడా వినియోగించలేదు. 15వ ఫైనాన్స్ కమిషన్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లకు పైగా వస్తే దానికి మ్యాచింగ్ చేయలేదు. బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 9 లక్షల టిడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు' అని మంత్రి నారాయణ తెలిపారు.

# నీట్ పరీక్షను రద్దుచేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.



## వైసిపి ఆఫీసుల కూల్చివేతపై హైకోర్టుల విచారణ

మొదటిపేజీ తరువాయి..

ధనలు పాటించాలని ఏపీ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వైసీపీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ ఆ పార్టీ నేతలు దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి దశలోనూ వైసీపీ తరపున వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. 2 నెలల్లో భవనాల అనుమతులు, ఆధారాలు, రికార్డులు అధికారుల ముందు ఉంచాలని వైసీపీని న్యాయస్థానం ఆదేశించింది. తగినంత సమయం ఇచ్చి వివరణ తీసుకున్నాక కట్టడాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా, ప్రమాదకరంగా ఉన్న సమయంలోనే కూల్చివేత ఆలోచన చేయాలని సూచించింది. ఏపీలో వైసీపీ ఇరవై ఆరు జిల్లాల్లో వైసీపీ కార్యాలయాల నిర్మాణం ప్రారంభించింది.

అన్నిచోట్లా ప్రభుత్వ భూముల్ని లీజుకు తీసుకున్నారు. ఎకరానికి వెయ్యి చొప్పున ముప్పైమూడేళ్ల పాటు లీజుకు తీసుకున్నారు. అక్కడ కార్యాలయాలు నిర్మించారు. అయితే ఒక్క ఒంగోలు జిల్లా కార్యాలయానికి తప్ప మరే కార్యాలయానికి అనుమతులు తీసుకోలేదు. ప్రభుత్వం వైసీపీదే ఉండటంతో గతంలో పట్టించుకోలేదు. దీంతో 16 వైసీపీ కార్యాలయాలను అనుమతులు లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా కడుతున్నారని ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది.


వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని సీతానగరం వద్ద నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని సీఆర్డీఏ అధికారులు కూల్చేశారు. నీటి పారుదల శాఖ స్థలంలో భవనం నిర్మించారని.. బోట్ యార్డుగా ఉపయోగించే స్థలాన్ని అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి తక్కువ లీజుకే కట్టబెట్టారని అందుకే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అలా అనుమతులు లేకుండా మరిన్ని కార్యాలయాలు సైతం నిర్మిస్తున్నారని.. వాటికి అధికారులు నోటీసులు జారీ చేశారు. సరైన వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు.

దీంతో మిగతా కార్యాలయాలను కూడా కూల్చివేస్తారన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఉత్తర్వులపై వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన ధర్మాసనం స్టేటస్ కో విధించింది. విచారణ జరిపి తీర్పు రిజర్వ్ చేశారు. తాజాగా తీర్పు ప్రకటించింది. అనుమతుల్లేని నిర్మాణాలు కాబట్టి కూల్చివేయవద్దని హైకోర్టు కూడా ఆదేశాలు ఇవ్వలేదు. చట్ట ప్రకారమే వ్యవహరించాలని ఆదేశించింది. అన్ని అనుమతులు చూపించడానికి రెండు నెలల గడువు ఇచ్చింది. అయితే నిర్మాణం పూర్తయిన తర్వాత అనుమతులు ఇవ్వరు. అనుమతులు తీసుకునే నిర్మించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వైసీపీ పార్టీ ఆఫీసుల్ని రెండు నెలల తర్వాత కూల్చి వేసే చర్యలు చేపడతారని అంచనా వేస్తున్నారు.

## మమ్ములను తెలంగాణకు పంపండి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నట్టు వెల్లడించారు.. సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు కోరుతున్నారు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని ప్రాధేయ పడుతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని.. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లను అభ్యర్థిస్తున్నారు. ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో తమ అంశంపై చర్చించాలని కోరుతున్నారు.



# కేటాయింపులు పెంచండి

మొదటిపేజీ తరువాయి..

పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. అటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను సైతం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు సహా విభజన హామీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 6న ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ సందర్భంగా విభజన హామీలు, పెండింగ్ అంశాలు చర్చించనున్న క్రమంలో ఈ అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు.. శుక్రవారం కూడా పలువురు కేంద్ర పెద్దలను కలిసి ఏపీకి చెందిన అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ పునర్ నిర్మాణం, కేంద్రం మద్దతు సహకారం ఎజెండాగా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సాగుతోంది. ఇదిలావుంటే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. అందులో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యినట్లు ఎంపీ తెలిపారు. చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు సహా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి పచ్చజెండా ఊపినట్లు ఎంపీ చెప్పారు. వీటన్నింటిపై త్వరలోనే ఆదేశాలు రానున్నట్లు కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు.



## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక విభాగం



మొదటిపేజీ తరువాయి..

అక్రమ రవాణ బాధ్యతలు కూడా సెబ్ కే కేటాయించారని ఆరోపించారు. అయితే, గంజాయి నివారణకు కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రకటించారు మంత్రి అనిత.. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తామని.. గంజాయి కట్టడికి.. ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయికి బాధితులకు డి-ఎడిక్షన్ సెంటర్లపై ఫోకస్ పెడతాం. సరైన ఉపాధి, విద్యా సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం గిరిజనులే గంజాయి క్యారియర్లుగా ఉన్నారు. జైళ్లల్లో 15 ఏళ్ల నుంచి గంజాయి రవాణా చేసిన గిరిజన యువకులు ఉన్నారు. గంజాయిని ప్రోత్సహిస్తోన్న కింగ్ పిన్ల మీద ఫోకస్ పెడతాం అని హెచ్చరించారు. 100 రోజుల్లో గంజాయిని వీలైనంత వరకు కట్టడి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తాం. గంజాయిని అరికట్టేలా పొరుగు రాష్ట్రాల సీఎంలతో మాట్లాడేందుకు కార్యాచరణ సిద్ధమవుతాం అన్నారు. కరోనా ఉన్న రెండేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం గంజాయి కట్టడిని పూర్తిగా వదిలేసిందని విమర్శించారు.. ఏడేళ్ల బాలుడు కూడా గంజాయి వినియోగించే పరిస్థితి.. అందుకే మేం సీరియస్ గా తీసుకున్నాం. డిపార్ట్‌మెంట్‌లో కూడా ఇంటర్నల్ ఇంటెలిజెన్స్ పెట్టుకుంటాం. గంజాయి సాగు విషయంలో ఏ పార్టీ వాళ్లు ఉన్నా ఊపేక్షించం.. కఠిన చర్యలు ఉంటాయి. గంజాయిపై ప్రభుత్వం యుద్ధం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గంజాయి నియంత్రణకు ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశం అయ్యింది. మంత్రులు అనిత, సంధ్యారాణి, లోకేశ్ తదితరులు, అధికారులు చర్చించారు. గంజాయి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఇదివరకు స్పెషల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు అనేక బాధ్యతలు అప్పగించడం వల్ల గంజాయిపై ప్రత్యేక దృష్టిని సారించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులో రాష్ట్రస్థాయిలో ఐజీ స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో ఎస్పీని నియమించి వారికి ప్రత్యేక సిబ్బందిని అందజేసి పదిరోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని అన్నారు. ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఉన్న టోల్ ఫ్రీలు కాకుండా రాష్ట్రస్థాయిలో ఒకే టోల్ ఫ్రీ నంబర్‌ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. గంజాయి విక్రయిస్తున్న వారినే కాకుండా సరఫరా చేస్తున్న వారిపై , సాగు చేస్తున్న వారిపై దృష్టిని సారిస్తామని ఆమె అన్నారు. గంజాయి నిర్మూలనకు వందరోజుల పాక్షిక ప్రణాళిక, రెండు సంవత్సరాల్లో పూర్తిగా నిర్మూలనకు లాంగ్ టర్మ్ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గంజాయి నిర్మూలన సామాజక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ నిర్మూలన కంటే నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టిడిపి హింసా రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

వేయలేదన్న కారణంతో అక్రమ కేసులు పెడుతున్నారు. టీడీపీకి ఓటు వేయలేదని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్ విగ్రహాలను కూడా ధ్వంసం చేశారు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. దాడుల రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవు. లెక్క జమ చేసి ప్రజలు బాబుకు గట్టిగా జవాబిస్తారు. ప్రతీ గ్రామం, మండల పరిధిలో రెడ్ బుక్‌ల పేరుతో దాడులు చేస్తున్నారు. టీడీపీ వాళ్లే కొట్టి.. అక్రమ కేసులు బనాయిస్తున్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. దాడుల రాజకీయాలు మంచిది కాదు.. దగ్గరుండి దాడులను పోత్సహించడం దుర్మార్గం. ఇలాంటివి వెంటనే ఆపాలని హెచ్చరిస్తున్నా అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రజల్లో వ్యతిరేకతతో వైఎస్సార్‌సీపీ ఓడిపోలేదు. చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీల కారణంగానే 10 శాతం ఓట్లతో చంద్రబాబు గెలిచారు. కులమతాలు చూడకుండా మేము సంక్షేమం అందించాం. ప్రజలు ఇప్పటికీ మా వెంటే ఉన్నారు. శిశుపాలుని మాదిరిగా చంద్రబాబు పాపాలు పండుతున్నాయి. టీడీపీ పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు. ప్రజలు మీకు ఖచ్చితంగా బుద్ధి చెబుతారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా, అమ్మ ఒడి అందలేదు. అమ్మఒడి పేరు మార్చి తల్లికి వందనం అని పెట్టారు. పాఠశాలలు ప్రారంభమైనా ఇంకా డబ్బులు అందలేదు. రైతు భరోసా రూ.20వేల హామీ ఏమైందో తెలియదు' అంటూ కామెంట్స్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు.. కులం చూడలేదు.. మతం చూడలేదు.. ప్రాంతం చూడలేదు.. రాజకీయ పార్టీ కూడా చూడకుండా ప్రతి పథకం.. ప్రతి కుటుంబానికి.. అర్హత ప్రామాణికంగా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారాయన. ఇప్పుడు పరిస్థితులు అలా లేవని.. టీడీపీకి ఓటు వేయలేదని.. టీడీపీకి సపోర్ట్ చేయలేదనే కారణంగా దాడులు చేస్తున్నారని.. ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు జగన్. ప్రజాస్వామ్యంలో ప్రజలకు మంచి చేసి ఓట్లు వేయమని అడిగే పరిస్థితులు ఉండాలని.. అందుకు భిన్నంగా భయపెట్టి.. ఆస్తులు ధ్వంసం చేసి.. దాడులు చేసి భయపెట్టే రాజకీయాలు మంచిది కాదన్నారు జగన్. చంద్రబాబులో మార్పు రావాలని సూచించారు. ఏపీలో 2 కోట్ల 18 లక్షల మంది 18 ఏళ్లు నిండిన మహిళా ఓటర్లు ఉన్నారని.. ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యనే స్పష్టం చేస్తుందని.. ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఇస్తానన్న డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారాయన. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను డైవర్ట్ చేయటానికే.. వైసీపీ దాడులు చేస్తున్నారని.. వైఎస్ఆర్ విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని.. ఇలా చేస్తూ పోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు జగన్. ఈవీఎం ధ్వంసం సహా మరికొన్ని కేసుల్లో అరెస్టయి జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని వైకాపా అధ్యక్షుడు జగన్ పరామర్శించారు. నెల్లూరు జైలుకు వెళ్లి ఆయన్ను కలిశారు. మే 13న జరిగిన ఎన్నికల్లో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుకు వేలు చూపిస్తూ 'నీ అంతు చూస్తా బయటకు రా' అని బెదిరించారు. తర్వాత ఆయన అనుచరులు శేషగిరిరావుపై దాడికి పాల్పడ్డారు. అక్కడే ప్రశ్నించబోయిన మరో మహిళను 'ఏయ్.. జాగ్రత్త' అంటూ పిన్నెల్లి దుర్భాషలాడారు. పదుల సంఖ్యలో అనుచరులను వెంటబెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద హల్‌చల్ చేశారు. మరోవైపు డ్యూటీలో ఉన్న కారంపూడి సీఐపై దాడి చేశారు. వీటన్నింటికీ కూడా సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు సాక్ష్యాధారాలుగా ఉన్నాయి. దీంతో పిన్నెల్లిపై 10 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. కనీసం ఆయనకు ఏడేళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉంది. అలాంటి వ్యక్తిని జగన్ జైలుకు వెళ్లి మరీ కలవడం చర్చనీయాంశవుతోంది.

## హరిప్రసాద్‌ను అభినందించిన పవన్ కళ్యాణ్

మంగళగిరి,జూలై 4(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు పి.హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీకి హరిప్రసాద్ ఎంతో విలువైన సేవలు అందించారన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు నిస్వార్థమైనవని కొనియాడారు. అంకిత భావంతో పార్టీ కోసం పని చేశారని తెలిపారు. శాసన మండలిలో ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి కోసం బలంగా చర్చించే అవగాహన హరిప్రసాద్‌కు ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడేటప్పుడు భాషలో కంటే భావంలో వాడివేడి చూపే నైపుణ్యం కచ్చితంగా ప్రజా ప్రయోజనకరమైన చర్చలకు అవకాశం ఇస్తుందని తెలిపారు. జనసేన పార్టీ ప్రారంభం తర్వాత హరిప్రసాద్ పవన్ కళ్యాణ్‌తో ప్రయాణిస్తున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా వ్యవహరించారు. జనసేనలో చేరడానికి ముందు ఆయన జర్నలిస్ట్‌గా వివిధ పత్రికలు, ఛానళ్లలో పనిచేశారు. జనసేన మీడియా విభాగానికి సంబంధించిన అన్ని పనులను ఆయన పర్యవేక్షించేవారు. హరిప్రసాద్ పార్టీకి అందించిన సేవలను గుర్తించిన పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. శాసనమండలిలో ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవులకు ఖాళీలు ఏర్పడంటో.. వాటి భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 164 మంది శాసనసభ్యుల బలం ఉండటంతో ఆ రెండింటిని ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశం ఉంది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 05.07.24 శుక్రవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత

## కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)

అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ జిల్లాలో సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలులోని గిరిజన భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్య సాధన తో పాటు గిరిజనుల హక్కులపై అల్లూరి అలుపెరగని పోరాటం చేశారని ఆమె కొనియాడారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలోని గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. గిరిజనుల ఆరోగ్యము, విద్య, నైపుణ్యాభివృద్ధి తో పాటు గిరిజన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ఈ దిశగా సమర్థంగా అమలు చేస్తామని కలెక్టర్ చెప్పారు. చదువుకు దూరమైన గిరిజన బిడ్డలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రీమెట్రిక్ గిరిజన హాస్టల్ ఏర్పాటుతో పాటు జిల్లాలోని గిరిజన వసతి గృహాలలో మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. (తరువాయి 4లో...)

# 11కు పరిమితం చేసినా బుద్ధిరాని జగన్

### ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి
### పిన్నెల్లి సోదరుల పరారీలో
### పులివెందుల ఎమ్మెల్యేను విచారించాలి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 4)



వైసీపీని రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాచర్లలో అరాచకం సృష్టించి నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించి అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు సత్య దూరంగా ఉన్నాయన్నారు. రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కారంపూడి ఎస్సైగా విధులు నిర్వర్తించిన విషయాన్ని పులివెందుల ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడితే బాగుండేదన్నారు. ప్రతిపక్ష హోదా దక్కని ఇవ్వకుండా ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పిన వైసీపీ నేతల్లో మార్పులు రాలేదన్నారు. మాచర్ల నియోజకవర్గంలో మారణ హోమం సృష్టించినప్పుడు మానవత్వంతో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో స్పందించని పులివెందుల ఎమ్మెల్యే విహార యాత్రలకు వెళ్లి ఇప్పుడు పరామర్శించడం పట్ల పులివెందుల ఎమ్మెల్యే పాత్ర కూడా పల్నాడులో జరిగిన మారణకాండలో ఉందనే అనుమానాలకు బలం చేకూరుతుందని అన్నారు. రిమాండ్ ఖైదీని బెయిల్‌పై తిరుగుతున్న ఓ రిమాండ్ ఖైదీ పరస్పరం ఓదార్చుకున్నట్లు ఉందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని చట్టానికి ఎవరు చుట్టాలు కాదని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే అంటూ అధికారంలో ఉండగా చెప్పిన చిలక పలుకులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తమకు అనుకూలంగా ఉండే పోలీస్ శాఖలో ఓ ఉన్నతాధికారి ద్వారా పిన్నెల్లి సోదరులు పరారయ్యాయని వార్తలకు పులివెందుల ఎమ్మెల్యే పరామర్శకు బలం చేకూరుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్టిన దొంగ కేసులపై ఇప్పటి వరకు స్పందించని జగన్ నిజంగా తప్పు చేసిన రామకృష్ణారెడ్డిని అనుకుని రావటం వైసిపి పార్టీ విధానాన్ని తెలపకనే తెలుపుతున్నారన్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పెడితేనే హుటాహుటిన అర్ధరాత్రి అరెస్టులు చేసిన సంఘటనలు గత ప్రభుత్వ హయాంలో చూసామని పిన్నెల్లి సోదరుడిని ఎందుకు ఇప్పటి వరకు అరెస్టు చేయలేదనే అనుమానాలు ప్రజల వ్యక్తం చేస్తున్నారన్నారు. పులివెందుల ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుడిని తన ప్యాలస్లలో భద్రంగా దాచిపెట్టినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. పోలీసు ఉన్నతాధికారులు పులివెందుల ఎమ్మెల్యేను విచారిస్తే అసలు విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని ఆయన అన్నారు. మాచర్ల నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించి ప్రజలను నిరంతరం అనేక వేధింపులకు గురి చేస్తూ వేలాది కోట్ల రూపాయలు సంపాదించిన పిన్నెల్లి సోదరులు జగన్ కు శుద్ధ పూసల కనిపించడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేయడం లేదని ఇద్దరు ఇద్దరే అంటూ గుసగుసలాడుతున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటింగ్ అంశంలో ఈవీఎం లను ధ్వంసం చేసిన వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి ఈవీఎంల ధ్వంసాన్ని అడ్డుకున్న వ్యక్తిని తీవ్రంగా గాయపరిచి హత్య చేయబోయిన వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న అంటూ ప్రశ్నించిన మహిళలపై బండ బూతులు తిడుతూ బెదిరింపులకు దిగిన వ్యక్తి పులివెందుల ఎమ్మెల్యేకు శుద్ధపూసలా కనిపించాడా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు.

# అనుమతి లేకుండా లాబ్, ఫార్మసీ నిర్వహణ కుదరదు

### వెంటనే వీటిని మూసి వేయాలి
### లేదంటే పోలీస్ చర్యలు తప్పవు
### ప్రజారోగ్యం చెలగాటం సరికాదు
### చికిత్సలు, శస్త్ర చికిత్సలు చేయడం పై వస్తున్న ఆరోపణలపై
### నిర్వాహకుడిని ప్రశ్నించిన జిల్లా వైద్యాధికారి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌చార్జి, జులై 4)

తీర ప్రాంత, గ్రామీణ ప్రాంతాలలో వైద్య ఆరోగ్య సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నా ప్రజలకు సత్వర వైద్యం అందుబాటులో లేదని చెప్పడానికి సింగరాయకొండలో నడుస్తున్న అనుమతి లేని మెడికల్ ల్యాబ్ నిదర్శనంగా ఉంది. ప్రజల నిరక్షరాస్యతతో పాటు వారి లోని బలహీనతలను సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న క్లినికల్ ల్యాబ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. అనుమతులు లేకుండా సింగరాయకొండ లో నిర్వహిస్తున్న క్లినికల్ ల్యాబ్, అనుబంధంగా నిర్వహిస్తున్న ఫార్మసీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గురువారం మూసి వేయించారు. సింగరాయకొండలో నర్సింగ్ హోం లకు అనుబంధంగా ఉండే క్లినికల్ ల్యాబ్ లతో పాటు ఇబ్బడి ముబ్బడిగా డి ఎం ఎల్ టి అర్హత పొందిన వారు నిర్వహించే క్లినికల్ ల్యాబ్ లు ఇబ్బడి ముబ్బడిగా గా ఉన్నాయి. గ్రామీణ, తీర ప్రాంత ప్రజలు వారు ఎదుర్కొనే ఆరోగ్య సంబంధమైన బాధల నేపథ్యం లో చికిత్స పొందేందుకు, రోగ నిర్ధారణ కొరకు అందుబాటు ఉండే క్లినిక్ ల్యాబ్ లను ఆశ్రయించక తప్పడం లేదు. మేజర్ గ్రామ పంచాయితీ సింగరాయకొండ లో ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం తో పాటు, సచివాలయం, గ్రామ వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మండల రెవెన్యూ అధికారి కార్యాలయం సమీపంలో విశాలమైన ఉన్నత శ్రేణి సర్వజన వైద్యశాలను ఏర్పాటు చేసి 30 పడకలతో అభివృద్ధి కి చర్యలు చేపట్టారు. దానిలో వైద్య పరంగా ప్రత్యేక క్లినిక్ ల్యాబ్, ఫార్మసీ, దంత వైద్య విభాగం తో పాటు అర్హులైన నిపుణులైన వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలు అందించే వారు. కొంత కాలంగా సర్వజన వైద్యశాల అభివృద్ధి పథంలో ముందుకు పోవాల్సింది పోయి తిరోగమనంలో ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా తయారైంది. దీంతో ప్రజలకు ప్రభుత్వ ఉన్నత వైద్య సేవలు, పరీక్షలు అందుబాటులో లేక స్థానికంగా నిర్వహణలో ఉండే ప్రయివేటుగా ఆర్ ఎం పి లు, డి ఎం ఎల్ టి సర్టిఫికెట్ పొంది అందు ఉండే వారి దగ్గర వైద్య సేవలు పొందేందుకు అనుమతులు ఉన్నాయా లేవా అనే దానికన్నా తమ ఆరోగ్యం సత్వర చికిత్స అవసరాలను గమనంలో పెట్టుకుని స్థానికంగా అందుబాటు లో ఉండే వైద్య సేవలు పొందుతున్నారు. ప్రజల (తరువాయి 4లో...)



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లికి జగన్ వంత పాడడం సిగ్గుచేటు

### దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా జగన్ తీరు
### పిన్నెల్లి చేసిన అరాచకాలకు నెల్లూరు జైల్లో కాదు తీహార్ జైల్లో వేయాలి
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జులై 4)

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ రోజు దౌర్జన్యంగా పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవిఎం పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్ వంతపాడడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు. గురువారం ఆయన ఒంగోలులో విలేకరులతో మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసిపి పాలనలో జగన్‌రెడ్డి అండ చూసుకుని వైసీపీ ఎమ్మెల్యేలు నాయకులు లెక్కలేనన్ని అరాచకాలు అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని అందుకే ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని అన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఐదేళ్లపాటు మాచర్ల నియోజకవర్గంలో మారణ హోమం సృష్టించారు. మా పార్టీ బీసీ కార్యకర్త తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతు కోసి చంపారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మాచర్లకు వెళ్ళిన మా పార్టీ నేతలు బొండా ఉమామహేశ్వరరావు బుద్ధా వెంకన్నలపై బహిరంగంగా హత్యాయత్నానికి పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాలకు నెల్లూరు జైల్లో కాదు తీహార్ జైల్లో వేసినా సరిపోదని అన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ వెనకేసుకు రావడం అంటే నేరస్తులల్ని ప్రోత్సహించడమేనని అన్నారు. ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదని అన్నారు. జగన్ తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో వైసిపి ఖాళీ అవ్వడం ఖాయమని మంత్రి అన్నారు.

# అనుమతి లేకుండా లాబ్, ఫార్మసీ నిర్వహణ కుదరదు









అజ్ఞానాన్ని సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ అనుమతులు పొందకుండా అనుమతుల కొరకు దరఖాస్తు చేసి ఎదే చ్ఛగా క్లినిక్ ల్యాబ్ లను దానికి అనుబంధంగా ఫార్మసీ లను నిర్వహించడంలో కొన్ని అప శృతులు, వికటించిన వైద్యం, చికిత్స సమయంలో అర్హత లేక పోయినా రోగుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ల్యాబ్‌లలో ఏకంగా సెలైన్ లు కట్టడం, శస్త్ర చికిత్సలు, యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్ వంటి వైద్య సేవలు నిర్వహించడం పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండల ప్రాథమిక వైద్య అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొద్ది కాలంగా సింగరాయకొండలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినికల్ ల్యాబ్‌ల నిర్వాకం,రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అతిగా వాడిన వైద్య చికిత్స తో చోటు చేసుకున్న పలు ప్రాణాంతక సంఘటనలు వెలుగు చూసిన సందర్భంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు గురువారం సింగరాయకొండ కేబుల్ కార్యాలయం వీధిలో నిర్వహణ లో ఉన్న క్లినిక్ ల్యాబ్, దానికి అనుబంధంగా పనిచేస్తున్న ఫార్మసీ లను తనిఖీలు చేశారు. ల్యాబ్ నిర్వహించడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రభుత్వ అనుమతుల గురించి విచారించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల విచారణలో సంబంధిత ల్యాబ్ నిర్వాహకుడు నీళ్ళు నములుతూ ల్యాబ్ నిర్వహణకి ఉన్న అనుమతి గానీ దీనికి అనుబంధంగా పనిచేస్తున్న ఫార్మసీ కి గల అనుమతులు, సిబ్బంది వివరాలు సమర్పించలేక పోవడం తో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నోటిన వేలు వేసుకున్నారు. ల్యాబ్ నిర్వాహకుడు సమాధానాలతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నివ్వెర పోయారు. ఒకదశలో ల్యాబ్ నిర్వాహకుని సమాధానం తో ఆగ్రహించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుమతులు వచ్చేవరకు క్లినికల్ ల్యాబ్ మూసి వెయ్యాలని,ల్యాబ్ లో ఏటువంటి లావాదేవీలు చేపట్ట రాదని, ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాలకు భిన్నం గా వ్యవహరిస్తే పోలీస్ చర్యలకు భాధ్యులు అవుతారని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ల్యాబ్ పై వచ్చిన ఆరోపణలు, సంఘటన లపై ల్యాబ్ నిర్వహకుడిని విచారిస్తున్న సందర్భంలో మాజీ సర్పంచ్ షేక్ సందా ని బాషా కలుగ జేసుకుని మీడియా కథనాలతో విచారణ కాదు మానవతా దృష్టితో చూసి చూసి అన్ని క్లినిక్ ల్యాబ్‌లను పరిశీలించి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తో వాదనకి దిగారు. ఒక దశలో ఇరు వైపులా వాద ప్రతి వాదాలు వేడి పుట్టించాయి. ఈ విచారణ కవరేజ్ చేతున్న మీడియా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ కి మధ్య స్వల్ప వాదోప వాదాలు చోటు చేసుకున్నాయి.ఈ విచారణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అదనపు భాధ్యతలు నిర్వహిస్తున్న డా. టి సురేష్ బాబు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ టి. వాణి, డా.ఎన్. వంశిధర ,వైద్య ఆరోగ్య సిబ్బంది అక్బర్ బాషా, సలీం తదితరులు పాల్గొన్నారు.

# మన్నె రవీంద్ర నూతన హాస్పిటల్‌ను సందర్శించిన గుంటక





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 4)

యర్రగొండపాలెం పట్టణంలో సీనియర్ టిడిపి నాయకులు మన్నె రవీంద్ర ఏర్పాటు చేసిన నూతన హాస్పిటల్‌ను ఆయన ఆహ్వానం మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ మన్నె రవీంద్రను గుంటక సుబ్బారెడ్డి దుశ్యాలువులతో ఘనంగా సన్మానించారు.మన్నె రవీంద్ర మాట్లాడుతూ త్వరలో మార్కాపురంలో కూడా నూతన హాస్పిటల్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు మెంబర్ ముమ్మిడి నరసింహారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, మద్దాల కృష్ణ, శీలం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 4)

రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర గురువారం కలిశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి గత టీడీపీ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేసిన ట్రిపుల్ ఐటి కాలేజీని కనిగిరిలో నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. వెనుకబడ్డ కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటి ఎంతో అవసరమన్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి పశు సంపద పైనే కనిగిరి ప్రాంత ప్రజలు ఎక్కువగా ఆధారపడి ఉన్నారని, గొర్రెల సాంద్రత కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న గొర్రెల మండి కేంద్రాన్ని ప్రారంభించాలని మంత్రిని కోరారు. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసి కనిగిరి ప్రాంతానికి ఏకైక వైద్యశాల కనిగిరి ఆసుపత్రి అని, ఈ ఆసుపత్రిని సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌గా మార్చాలని కోరారు. సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌గా మార్చి కనిగిరి ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందేలా చూడాలని డాక్టర్ ఉగ్ర మంత్రిని కోరారు. కాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ఉగ్ర కలవనున్నట్లు సమాచారం.

# అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత







ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీటిలో పాల్గొన్న విద్యార్థుల కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరి జన సంక్షేమ అధికారి జగన్నాధరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్, మైనారిటీ సంక్షేమ అధికారి నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం రోశయ్య, వంగవీటి రంగా జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 4)

మాజీ ముఖ్యమంత్రి కొనేజేటి రోశయ్య, వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు గురువారం వినుకొండలో ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో ముందుగా కొనిజేటి రోశయ్య, వంగవీటి మోహన రంగా చిత్రపటాలకు ఎమ్మెల్యే జివి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మార్కాపురం రోడ్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి రంగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు. కులమత రాజకీయాలకు అతీత నాయకుడిగా గుర్తింపు పొందాడని కొనియాడారు. విగ్రహ కమిటీ అధ్యక్షులు నాస్వయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల కొన్నిజేటి రోశయ్య విగ్రహానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మట్టిన మల్లికార్జునరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల నాయకుల నుండి ఆధర విమానాలు గొప్ప వ్యక్తి కొనిజేటి రోశయ్య అని కొనియాడారు. ఆర్థిక క్రమశిక్షణ పట్టుదలతో పని చేయటం రోశయ్య వ్యక్తిగతమని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, అవనిగడ్డ, జులై 4)

కృష్ణా జిల్లా అవనిగడ్డలో మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతి వేడుకలు జిల్లా కోశాధికారి ఘంటసాల కన్నయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ రవికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి రోశయ్య అంచెలంచెలుగా ఎదిగిన తీరు క్రమశిక్షణతో తుది శ్వాస వరకు రాజకీయ రంగంలో ముందుకు సాగిన విధానం గురించి ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి కన్నయ్య వివరించారు. తొలుత రవికుమార్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఏపీవో జిల్లా అధ్యక్షుడుగా బి జీవరత్నం ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 4)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోల జిల్లా యూనియన్‌ను స్థానిక ప్రకాశం భవన్లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మార్కాపురం మండలం ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న బి. జీవరత్నం, ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కె. కొండయ్య, కార్యదర్శిగా కె. నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా ఆర్. ధనుం జయవర్మ, కోశాధికారిగా జి. రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా కె. మాచర్ల, కె. నాగరాజు, వై. మహాలక్ష్మి, ఎం. జోత్స్న, ఆర్. మహాలక్ష్మి, గౌరవ సలహాదారు లుగా సీహెచ్.సుధాకర్, ఎస్.సుభాషిణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 4)

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం నెల్లూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జగన్మోహనర్ఓడ్డికి నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

నీట్ పరీక్ష పేపరు లీకేజీలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ ప్రకాశం జిల్లాలో విజయవంతంగా జరిగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్న కుమార్ కుమార్ ఒంగోలులో జరిగిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంద్ జయప్రదం చేయాలని కోరుతూ అన్ని మండల కేంద్రాల్లో ఈపాటికే వాల్ పోస్టర్లు విడుదల చేయడం, సదస్సుల నిర్వహించడం అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీసులు ఇచ్చి విస్తృత ప్రచారం నిర్వహించారు. బంద్ కు ప్రైవేటు విద్యాసంస్థల యూనియన్ సంపూర్ణ మద్దతు తెలిపాయి ముందుగానే సెలవు ప్రకటించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఒంగోలు ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాలు నగరంలోని అన్ని పాఠశాలలు తిరిగి మూయించారు. పివిఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్త విద్యాసంస్థల బందును ప్రకాశం జిల్లాలో విజయవంతం చేసినందుకు విద్యార్థులకు వివిధ పాఠశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పరీక్షా బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ ఎన్ టి ఏ సంస్థ పరీక్షలు నిర్వహించటానికి అర్హత కోల్పోయిందని ఆ సంస్థ పేపర్లను లీకేజీలు చేస్తూ అమ్ముకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తుందని అన్నారు దానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చర్య తీసుకోకపోగా సమర్థించుకోవడం దుర్మార్గమన్నారు. పీడీఎస్‌యూ జిల్లా నాయకులు శ్యామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణ చేస్తుందని దానిలో భాగంగానే పేదలకు ఇచ్చే అందకుండా చేస్తుందని పరీక్ష పేపర్ లీకేజీలు చేస్తూ డబ్బులు ఉన్నోడికి చదువు అనే భావనలో ఉందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బి వీరాస్వామి పాల్గొన్నారు.

**మార్కాపురంలో...** ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు మార్కాపురంలో అన్ని విద్యాసంస్థలను మూయించి ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.విజయ్ పిడిఎస్యు నాయకులు ధనరాజ్ పాల్గొని బంద్ విజయవంతం చేశారు.

**కనిగిరిలో....** ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు కనిగిరిలో అన్ని విద్యాసంస్థలు దగ్గరుండి ముయించారు అనంతరం జూనియర్ కాలేజీ నుండి ర్యాలీ నిర్వహించారు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారావు ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కళ్యాణ్ నాయకులు పాల్గొన్నారు.

**గిద్దలూరులో...** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిద్దలూరు, రాచర్ల మండలాల్లో బంద్ నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు ఎస్ఎఫ్ఐ గిద్దలూరు కార్యదర్శి తేజ, శశి,సుభాష్,కార్తీక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**దర్శిలో....** డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. జూనియర్ కాలేజీ నుంచి ర్యాలీ నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణానిధి పాల్గొన్నారు.

**యర్రగొండపాలెంలో....** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు హేదాయతుల్లా, పోలయ్య పాల్గొని బంద్ నిర్వహించారు విద్యార్థులకు బంద్ ఆవశ్యకతను తెలియజేశారు.

**సింగరాయకొండలో....** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అజయ్ పాల్గొని బంద్ నిర్వహించారు జూనియర్ కాలేజీ నుంచి ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు బంద్ ఆవశ్యకతను తెలిపారు.

**కంభం, బేస్తవారిపేటలో....** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రంగనాథ్ పాల్గొని బంద్ నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

**చీమకుర్తిలో....** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దేవరాజు బంధు కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు అన్ని విద్యాసంస్థలను తిరిగి మూయించారు.

**నాగలుప్పలపాడులో.....** ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ రాజా క్లాస్ రూమ్‌లో బంద్ ఆవశ్యకతను తెలిపి ర్యాలీ నిర్వహించారు.

**పామూరులో....** సిఐటియు నాయకులు మాల్యాద్రి పాల్గొని బంద్ నిర్వహించారు జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

**దోర్నాలలో...** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గణేష్ రెడ్డి పాల్గొని బందు నిర్వహించారు. సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు.

**కొత్తపట్నంలో.....** డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొని బంద్ నిర్వహించారు. అన్ని విద్యాసంస్థలను మూయించారు. ఏఐవైఎఫ్ నాయకులు పురిని శ్రీను,సోమరాజు,నాగరాజు, డీవైఎఫ్ఐ నాయకులు పుచ్చలపల్లి శ్రీను, సోమరాజు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

**కొండేపిలో....** కొండేపిలో బంద్ విజయవంతంగా జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేజీ మస్తాన్ పాల్గొని మద్దతు తెలిపారు.

# నల్లూరి రాఘవస్వామి మృతికి పలువురి నివాళి



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 4)

మద్దిపాడు మండలం,పెద కొత్తపల్లి శివారు నరసాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు కామ్రేడ్ నల్లూరి రాఘవస్వామి (80) ఒంగోలులోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కామ్రేడ్ రాఘవస్వామి సీపీఐ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. నల్లూరి అంజయ్య మీద అభిమానంతో అంజయ్య నగర్ బస్టాండ్ వద్ద అంజయ్య నగర్ గేటు నిర్మించారు. ఇంకా అనేక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈయన మృతికి రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నల్లూరి వెంకటేశ్వర్లు,కమ్యూనిజం పూర్వ సంపాదకులు వెంకటేశ్వర్లు , ఒంగోలు నగర సీపీఐ కార్యదర్శి పీవీ చౌదరి,జిల్లా సీనియర్ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు, అడ్వోకేటు పోతినేని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకులు పావులూరి అంజయ్య, సీపీఐ నాయకులు గోగినేనిరావు, పెద కొత్తపల్లి శాఖ కార్యదర్శి నలజర్ల శ్రీను, తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు.

# మార్కాపురం డివిజన్ కేంద్రంగా బీసీ హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలి

## పీవీ కృష్ణారావు డిమాండ్ చేశారు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 4)

మార్కాపురం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీసీ విద్యార్థులు చదువు కొనసాగాలంటే బీసీ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయాలని బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు తహశీల్దార్‌ను కోరారు. మార్కాపురం పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల విస్తీర్ణం చేపట్టాలని, మార్కాపురం మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాలతో కుటుంబ వ్యవస్థలు చిన్నభిన్నాం


## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఏ భారతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

రోడ్డు ప్రమాదాల వలన దేశ ఆర్థిక వ్యవస్థ మీద పెనుబారంతోపాటు కుటుంబ వ్యవస్థలు కూడా చిన్నభిన్నామవుతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఏ భారతి అన్నారు మోటార్ వాహనం మీద ప్రయాణించే ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించాలని వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్సులు కలిగి ఉండాలని అదేవిధంగా మోటార్ వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 3703 రోడ్డు ప్రమాదాల్లో 3042 మంది మరణించారని ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయ సేవ అధికార సంస్థల నందు గౌరవ హైకోర్టు సూచనల ప్రకారం న్యాయమూర్తులు న్యాయవాదులు, న్యాయ సేవా సహాయకులు సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని అన్నారు.

# హిందూవుల మనోభావాలు దెబ్బతీయడం దుర్మార్గం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 4)

ఢిల్లీ పార్లమెంటు లోక్ సభ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ హిందువులను హింసావాదులుగా చిత్రీకరించి, చులకనగా మాట్లాడటం ఆయన హీనమైన భావవ్యక్తీకరణగా మేము భావిస్తున్నామంటూ నిరసన వ్యక్తం చేస్తూ పొదిలి మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో పొదిలి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి హాజరైనారు. వారు సమర్పించిన వినతిపత్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో చరిత్ర, లౌకిక భావాలు కలిగిన పార్టీ అని చెప్పుకుంటూ మైనార్టీలు అనే కొన్ని వర్గాలను వెనకేసుకొని మంచి, చెడు అనే విచక్షణ లేకుండా దేశంలో అధిక సంఖ్యకులైన, సౌమ్యులు, శాంతి స్వభావులైన హిందువులను హింసావాదులుగా తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రసంగించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కూడా ఇతర మతాలను- కులాలను వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించదని, అత్యున్నత చట్టసభ పార్లమెంటులో అతిపెద్ద ప్రతిపక్షపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ దుందుడుకు స్వభావంతో హిందువులు హింసావాదులు అనే హేయమైన వ్యాఖ్యలు రాహుల్ గాంధీ చేయడం హిందువు మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో అత్యున్నతమైన చట్ట సభలలో ఇతర మతాలను కించపరిచే వ్యాఖ్యనాలు చేయొద్దని బెల్లంకొండ విజయలక్ష్మి కోరారు. ఇందుకు పొదిలి మండల బిజెపి తరుపున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పొదిలి మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగుళూరి రామయ్య , పొదిలి మండల బిజెపి నాయకులు మునగాల కిరణ్ కుమార్, సాదు కోటేశ్వరరావు , మాతట్టి నాగేశ్వరరావు, దిబ్బారెడ్డి, వెంకటేష్ నాయక్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ చీమకుర్తిలో విజయవంతం




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 4)

దేశావ్యాప్తంగా జరిగే విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా చీమకుర్తిలోని అన్ని విద్యాసంస్థలను తిరిగి మూపించిన తరవాత జూనియర్ కాలేజి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయి దేశానికి డాక్టర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం కొనుగోలు జరగడం దుర్మార్గమైన విషయమన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు కదం తొక్కి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సుప్రీంకోర్టు హైకోర్టులో కేసులు వేశారు. అయినా ప్రభుత్వం నుండి సరైన స్పందన రాకపోవడంతో జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బందును జయప్రదం చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్లు, విడుదల చేసి, అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీసు అందజేశామన్నారు. వివిధ సంస్థల సంఘ నాయకులతో చర్చలు జరిపి విశాలమైన మద్దతును కూడగట్టి ఈ బంద్ నిర్వహించాము. పరీక్షల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదంటు జరిగిన ఈ బందులో పాల్గొన్న విద్యార్థులకు, సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలుపుతున్నాము అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు, మండల నాయకులు ఎస్కే నాగుల్ మీరా, ఎన్ బ్రహ్మయ్య, దుర్గరావు, ఇత్తడి శ్రీకాంత్, మహేంద్ర, గణేష్, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)
స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. చాలా పరిమితి వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొట్టిన వీరుడని, మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల అక్రమాల వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీపీఓ ఏఓ సులోచన, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమేష్ కృష్ణ, రమణ రెడ్డి, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

### బంద్‌లో ఆర్ఎస్‌యు నాయకులు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)
దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ సందర్భంగా రేవల్యూషనరి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఈదుపల్లి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో నీట్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవగతవగలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలో ఇప్పటికే 65 సార్లు పేపర్లు లీకులు అయ్యాయన్నారు. ఇది లీకుల ప్రభుత్వమని విమర్శించారు. నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకుల కారణంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్ ప్రశ్నాత్మకంగా తయారైందన్నారు. నీట్‌లో అవకతవకలు జరిగాయని స్పష్టంగా అర్థమవుతున్న పార్లమెంటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యాశాఖ మంత్రి దీనిపై చర్చించకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులు వాపోతున్నారని అయినా జరిగిన ఈ పేపర్ లీక్ లో బాధ్యుల పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కావున నీట్ పేపర్ లీక్ లలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఇప్పటికైనా నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించి విద్యార్థులు న్యాయం చేయాలని బంద్ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు జిల్లా అధ్యక్షుడు ఈదుపల్లి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి పరుచూరి అవినాష్, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు బాలచంద్రనాయక్, తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్

### వేము రామాంజనేయులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)
కలెక్టరేట్ ఆఫీస్ ఒంగోలు నందు కలెక్టర్ తమిమ్ అన్సారియాని బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ వేము రామాంజనేయులు మర్యాద పూర్వకంగా కలిశారు. జువైనల్ జస్టిస్ యాక్ట్- 2015, రోల్ మోడల్ 2016, వాత్సల్య మిషన్ గైడ్లైన్స్-2023 గురించి పిల్లల రక్షణ, సంరక్షణ, పునరావాసం, సంక్షేమ వెల్ఫేర్, దత్తత ప్రక్రియ, ఫోస్టర్ కేర్ బెంచ్‌లో చేయు కార్యక్రమాల గురించి వివరించారు.

## జిల్లా గ్రంథాలయంలో అల్లూరి జయంతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)
జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలులో సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అధ్యక్షతన ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మన్యం వీరులు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని వారికి ఇది ప్రత్యేక అధ్యాయం అని, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27వ వయసులోనే నిరక్ష్యరాస్యులు, నిరుపేదలు అమాయకులైన అనుచరులతో బ్రిటిష్ వారికి సింహస్వప్నమైన ధీరుడన్నారు. భరతమాత ముద్దు బిడ్డ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని, అలాగే పింగళి వెంకయ్య 19 సంవత్సరాల వయస్సులో, వెంకయ్య బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో చేరాడు. 1947లో స్వాతంత్ర్యం సాధించడానికి ముందు భారత స్వాతంత్ర్య ఉద్యమంలోని సభ్యులు వివిధ జెండాలను ఉపయోగించారు. పింగళి వెంకయ్య 1 ఏప్రిల్ 1921న విజయవాడ పర్యటన సందర్భంగా మహాత్మా గాంధీకి జాతీయ జెండాను రూపొందించి దానిని బహుకరించారు. వెంకయ్య జెండా యొక్క మొదటి ముసాయిదా ఎరుపు, ఆకుపచ్చ రంగులో ఉంది. ఎరుపు రంగు హిందువులను సూచిస్తుంది. ఆకుపచ్చ దేశంలో నివసిస్తున్న ముస్లింలను సూచిస్తుంది. గాంధీ సూచన మేరకు, వెంకయ్య భారతదేశంలో ఉన్న అన్ని తెగలు, మతాలకు ప్రాతినిధ్యం వహించడానికి తెల్లటి గీతను జోడించారు. వెంకయ్య వ్యవసాయవేత్త, అలాగే మచిలీపట్నంలో విద్యా సంస్థను స్థాపించిన విద్యావేత్త అని, జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణమ్మ, డి.సందీప్, పి. ఇమ్మానుయేలు, యస్.అనిల్ కార్యాలయ సిబ్బంది జి.శాంసన్, టి కృష్ణవేణి, మృదుల్ కుమర్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 4)
మండలంలోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మల్లికార్జున నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. తాళ్లూరు మండలానికి చెందిన గౌరీ శంకర్ యానాది మహిళ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు మెలిక అంజమ్మ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు ఉచితముగా గిరిజన పుత్రులకు పంపిణీ చేశారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం విద్యార్జన ద్వారానే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సొసైటీ అధ్యక్షురాలు అంజమ్మ గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారానే ఆర్థికంగా ఎదుగుతారని, చిన్న తరహా కుటీర పరిశ్రమలతో వీరిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు సోడాల దుర్గా ప్రసాద్, మెలికా రామారావు, యాటగిరి తిరుపతిరావు, ఉపాధ్యాయిని రమణి పాల్గొన్నారు.



## జులై 7న ప్రతి మాదిగ పల్లెలో జేండా ఎగరేద్దాం

### జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గురిజాల బాబురావు మాదిగ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 4)
జులై 7న ప్రతి మాదిగ పల్లెల్లో జండా ఎగరవేద్దాం అంటూ జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ అన్నారు. గురువారం జువ్విగుంట మాదిగ పల్లేలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ జులై 7వ తేదిని మాదిగ ఆత్మగౌర దినంగా పాటిద్దామన్నారు. ప్రతి గ్రామంలో ఆత్మగౌరవ జెండా ఎగురవేద్దామన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా జులై 7న గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రిపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొయిడి బసవయ్య మాదిగ, జువిగుంట గ్రామ కమిటీ నాయకులు సింహాద్రి జైరావు మాదిగ, కొమ్ము ప్రమోద్ మాదిగ, గుంటూరు చిన్న మాదిగ, తరిమిల చిన్నా మాదిగ, సింహాద్రి పురుషోత్తం మాదిగ, గుంటూరు ఆనందరావు మాదిగ, గుంటూరు సామ్సన్ మాదిగ, సింహాద్రి యాకోబు మాదిగ, కొమ్ము జాషువా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, ఇతర స్టేషనరీ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)
మండలంలోని ఉలిచి గ్రామం నందు దళితవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పలకలు, ఇతర స్టేషనరీని గురువారం ఉదయం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్, ఒంగోలు వారి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య మాట్లాడుతూ సూర్య శ్రీ ట్రస్ట్ వారు విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. సూర్య శ్రీ ట్రస్ట్ ఛైర్పర్సన్ సయ్యద్ సహణాజ్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఉలిచి గ్రామానికి చెందిన గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, కార్యదర్శి పిల్లుట్ల సుధాకర రావు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచు మురళి, యర్రంనేనీ నరసింహరావు, చుంచు సింగయ్య, యర్రంనేని వెంకట శేషయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.కాంచన, కొమ్ము శ్రీరాములు, పాఠశాల హెడ్మాస్టర్ బి.లక్ష్మీతులసి, కొమ్ము లిల్లీ పుష్ప, చుంచు లక్ష్మీనారాయణ, మన్నె హరిబాబు, చప్పిడి రవీంద్ర, చుంచు వాసు బాబు, కావూరి అశోక్, కొమ్ము అచ్యుత్ తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించిన వ్యక్తి వంగవీటి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

కాపుల కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కొనియాడారు. స్వర్గీయ వంగవీటి మోహనరంగా 77వ జయంతిని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు, రాంనగర్ లోని మోహన్ రంగా విగ్రహానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తో పాటు పలువురు కాపు సంఘ నాయకులు జనసేన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే జనార్దన్ కట్ చేశారు, ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా జయంతిని నేడు రాష్ట్రం వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందని అన్నారు, మోహనరంగా రాజకీయ వారసుడిగా వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాపు సంఘ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, కాపు సంఘ నాయకులు బండారు మదన్, సింగరాజు రాంబాబు, అయినా బత్తిన ఘనస్యం, పెద్ది శెట్టి వరలక్ష్మి, టైలర్ గణేష్ తోపాటు కాపు సోదరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఘనంగా రోశయ్య జయంతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 4)

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి , మాజీ గవర్నర్, వైశ్య కురు పితామహుడు, భీష్మాచార్యుడయిన కొనిజేటి రోశయ్య 91 జయంతి వేడుకల సందర్భంగా పెద్ద బజార్, బారకాసు, ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు అందరూ కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట మధుసూదన్ రావు, భాస్కర్, గోపికృష్ణ, వేటూరి రమేష్, బాలాజీ, సుమన్, సురేష్ సుదీర్, సందీప్, సుబ్రహ్మణ్యం, గోపి, ప్రసాద్, రూపేష్, వాకాటి అనిల్, సత్యనారాయణ, జానీ భాష, కొండపల్లి మధుసూదన్‌రావు, రామకృష్ణ, ఆర్యవైశ్యులు వ్యాపారస్తులు 44వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న స్థానికులకు మిఠాయి పంచారు. హరికృష్ణ దర్శి అధ్యక్షుడు వాణిజ్య విభాగం నెల్లూరు పార్లమెంట్, 44 డివిజన్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ ఉన్నారు.

# మార్కాపురంలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్

## నడిరోడ్డు మీదే పార్కింగ్ చేసి వెళ్ళిపోతున్న వాహనదారులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

మార్కాపురం ట్రాఫిక్ జామై ప్రజలు అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అంబులెన్స్‌లు ఇతర ఎమర్జెన్సీ వాహనాలు కూడా ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి అవస్థలు పడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ పోలీసులు కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి తర్లుపాడు రోడ్డులో అయితే మందుబాబులు గంజాయి బ్యాచ్ ద్విచక్ర వాహనాల పై ఆ స్పీడే వేరబ్బా నడిరోడ్లో పైనే చికెన్ పకోడీ బండ్లు దాని చుట్టూ వాహనాల పార్కింగ్ నామమాత్రపు చర్యలు కూడా తీసుకోలేని పరిస్థితిలో సంబంధిత శాఖ ఉందని పలువురు అంటున్నారు. మైనర్‌లు ద్విచక్ర వాహనాల పై విన్యాసాలు చేస్తూ ఉంటున్నారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఇంటిలిజెన్స్ చీఫ్ లడ్హాను కలిసిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 4)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాను గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర ఇంటెలిజెన్స్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.

# ఘనంగా వంగవీటి రంగన్న 77వ జయంతి

## అన్నదానం నిర్వహించిన ఎంపీటీసీ ఆకుపాటి

## గడిచిన పదేళ్ల నుంచి వంగవీటి జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 4)

స్వర్గీయ వంగవీటి మోహన రంగ జయంతి వేడుకలను టిడిపి యువ నాయకులు పట్టణ రెండో ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అతని మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదుపరి స్థానిక చిల్డ్రన్స్ హోమ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో వంగవీటి మోహన రంగ ప్రస్థానం శాశ్వతమైనదని, ఆయన చూపిన బాటలో యువ నాయకుడు వంగవీటి రాధాకృష్ణ నడుస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ముఖ్యంగా కాపు జాతిని ఐక్యం చేయడానికి, రాష్ట్రంలో ఉన్న కాపులు ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ కూటమికి అండగా నిలవడంలో వంగవీటి రాధా కృషి అభినందనీయమని ఆయన అన్నారు. గడచిన పదేళ్ల నుంచి వంగవీటి మోహన రంగ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా పుస్తకాల పంపిణీ, దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, వైద్యశాలలో పాలు పండ్లు పంపిణీ, బ్లడ్ డొనేషన్, పేదలకు ఆర్థిక సహాయం, పేదలకు నిత్యవసరాల సహాయం లాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేస్తున్నట్లు ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. రంగ లాంటి నిజమైన ప్రజాస్వామ్యవాదులను ఆదర్శంగా తీసుకుని యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. రంగ ఆశయాలను, ఆయన పరిపాలన విధానాన్ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ఇంకా ముందు అడుగు వేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు, చిల్డ్రన్స్ హోమ్ విద్యార్థులు, వంగవీటి రంగాన్న అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్యవైశ్య భవనంలో కొణిజేటి రోశయ్య జయంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జయంతి ఆర్యవైశ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గాను పనిచేసిన వారి సేవలు గుర్తు చేసుకోవటమే గాక వారి వ్యవహార శైలి ప్రభుత్వాన్ని ఎటువంటి ఆర్థిక ఒడిదుడుకులు లేని రాష్ట్రమును నడిపించిన తీరును ఇప్పటి పాలకులు అనుసరించాలని ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రతినిధులు అన్నారు. ఇప్పటి ప్రభుత్వం వారి సేవలను గుర్తించి అమరావతి లోను వారికి గుర్తింపు ఇవ్వాలని కోరారు. వారి పేరుతో శృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, కోశాధికారి కొత్తూరి శ్రీ రంగనాయకులు, రాష్ట్ర వాసవి సేవా చైర్మన్ మోదుకూరి శ్రీనివాసరావు (పెనుకొండ శ్రీను), జిల్లా సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఒంగోలు మండల మాజీ అధ్యక్షులు మిరియాల కృష్ణమూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి సినీగేపల్లి సురేష్ బాబు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కిషోర్, మువ్వల శ్రీనివాసరావు, సిహెచ్ పాపారావు, తమ్మన ఆంజనేయులు, జుట్టు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు-వెలుగొండ అడవుల్లో పెద్దపులి, చిరుత పులి సంచారం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 4)

మర్రిపాడు-వెలుగొండ అడవుల్లో పెద్దపులి, చిరుత పులి సంచారం ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. ట్రాప్ కెమెరాలో ఓ పెద్దపులి, చిరుత పులిని అటవీశాఖ అధికారులు గుర్తించారు. అడవిలోకి వెళ్ళొద్దంటూ చుట్టుపక్కల గ్రామాల వారిని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా వంగవేటి రంగా 77వ జయంతి

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు

కందుల విష్ణుష్ రెడ్డి

రంగాచిత్ర పటానికి పాలాభిషేకం

రంగా సేవలు చిరస్మరణీయం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 4)

పొదిలి గుద్దేటివారి వీధి వంగవేటి రంగ 77వ జయంతి వేడుకలు కుటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా సేవలు మరిచి పోలేనవని బడుగులకు సేవలు చేయడంలో రంగా ఆదర్శనీయమని విఘ్నేష్ రెడ్డి అన్నారు. అనంతరం రంగా చిత్రపటానికి పాలాభిషకం నిర్వహించి, కేక్ కోసి మహిళలకు, యువకులకు పంచిపెట్టారు. టిడిపి నాయకులు మునిశ్రీను కందుల విఘ్నేష్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తిరుపతిస్వామి, జ్యోతి మల్లిఖార్జున, ముని రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఉచిత విధానం హర్షణీయం

సీనరేజ్ వసూలు చేయాలి

పంచాయితీల పరిధిలో క్వారీలను ఉంచాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

పేదలకు ఉచిత ఇసుక విధానంపై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి వీర భద్రాచారి పేర్కొన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో వలె సీనరేజ్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు.దానిలో పంచాయితీల తోపాటు మండల, జిల్లా పరిషత్‌లకు వాటా ఇవ్వాలని అన్నారు .ఎందుకంటే ఇసుక తోలకం వాహనాలు ద్వారా గ్రామీణ రోడ్లు దెబ్బ తింటాయని, వాటి మరమ్మత్తుల కోసం నిధులు అవసరమన్నారు. పంచాయితీరాజ్ చట్టం ప్రకారం పంచాయితీల పరిధిలోని సహజ వనరులైన నదులు, వాగులు, వాటి ద్వారా వచ్చే ఇసుక,మరియు కొండలు ద్వారా వచ్చే గ్రావెల్, గ్రానైట్ లాంటి మినరల్స్ అన్నీ పంచాయతీల ఆస్తులని, వాటిపై హక్కులు కలిగి ఉన్న పంచాయితీలను విస్మరించారాదని వీర భద్రాచారి ప్రభుత్వాన్ని కోరారు. అన్ని విషయాలపై త్వరలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, త్రాగునీరు శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌తో సర్పంచుల సంఘం కలసి వివరించనున్నట్లు వీరభద్రాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు మన్నం శ్రీనివాస్, ఇంద్ర సెనారెడ్డి, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధులకు గొట్టిపాటి లక్ష్మి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, దర్శి, జులై 4)

దర్శి నియోజకవర్గ కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి నగరపంచాయతీ కార్యాలయంలో పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి మరియు జాతీయ పతాక రూపకర్త పింగిళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని అల్లూరి సీతారామరాజు, పింగిళి వెంకయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగరపంచాయతీ ఛైర్మెన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, నగరపంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తేయాలి

జర్నలిస్టులపై దాడులు చేసిన కేసుల్లో దోషులను శిక్షించాలి

డీజీపీకి ఏపీయూడబ్ల్యూజే బృందం వినతి

సానుకూలంగా స్పందించిన డీజీపీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 4)

రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావును కోరింది. అలాగే జర్నలిస్టుల పైన, పత్రికా కార్యాలయాలపైన జరిగిన దాడుల కేసుల్లో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. గురువారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం డీజీపీని తన ఛాంబర్‌లో కలిసింది. ఈ సందర్భంగా డీజీపీని శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులు వ్యవహారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైన, తిరుపతిలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ల పైన దాడితో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టుల పైన దాడులు చేసిన వాటికి సంబంధించిన కేసుల్లో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసుల్లో దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనేక అక్రమ కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. విజయనగరంలో నలుగురు జర్నలిస్టులపై సమాచార శాఖ అధికారుల తప్పుడు ఫిర్యాదు మేరకు సిఐడి అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఈ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. సత్య సాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం, కృష్ణ, పల్నాడు, మన్యం తదితర జిల్లాల్లో జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులు అన్నిటిని అవసరమైతే పునర్విచారణ జరిపించి ఎత్తివేయాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా అనేక వర్గాల పైన కూడా తప్పుడు కేసులు నమోదైన విషయాలు తన దృష్టికి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులపై నమోదైన కేసులను ప్రత్యేక చొరవ తీసుకుని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ఐజేయూ జాతీయ సభ్యులు షేక్ బాబు, విజయవాడ యూనిట్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాట పై కార్యదర్శికి ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 4)

చేజర్ల మండలం మాముదూరు గ్రామ పంచాయతీ చెరువు వేలం పాటలు పసలీ కాలం జూన్ 30కి గడువు ముగియడంతో గడువుకు ముందే చెరువులో చేపలు పట్టాల్సిన కాలం దాటిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గడువు దాటిపోయినా ఇంకా చెరువులో చేపలు పట్టకపోవడానికి గల కారణాలు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు. గడువు జూన్ 30వ తేదీ గడువు ముగియడంతో అది పూర్తిగా పంచాయతీ ఆధీనంలోకి రావాల్సి ఉండగా గడువు దాటిపోయిన తర్వాత కూడా చెరువులో కంప కర్ర కట్టెలు కొట్టడం వలన గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మాముదూరు గ్రామస్తులు తెలిపారు. ఈవోపీఆర్డి వివరణ అడగగా వేలంపాట పసలీ కాలం జూన్ 30వ తేదీ గడువు ముగిసిందని తెలిపారు. అయినా చేపలు పట్టకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయో ఇలా ఎందుకు జరిగిందో పంచాయతీ కార్యదర్శిని అడిగి వివరాలు తెలుసుకుని పూర్తి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

విద్యార్థి జేఏసీ స్థానిక విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నుంచి కేంద్రీయ విద్యాలయం పాలిటెక్నిక్ కళాశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ బంద్ చేయించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నీట్ పరీక్ష అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, పేపర్ లీక్ చేసిన బాధ్యులపై చర్యలు తీసుకొని ప్రధానం మంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించి వెంటనే మరోసారి నీటి పరీక్ష నిర్వహించాలని కోరారు. వైద్య విద్యార్థుల ఆదుకోవాలని లక్షలాది మంది విద్యార్థులు పేద బడుగు, బలహీన వర్గాల లాంగ్ టర్మ్ మెడిసిన్ కోచింగ్ లక్షల రూపాయలు డబ్బు పెట్టి తీసుకొని నీట్ పరీక్ష నిర్వహించే కమిటీ వారు లక్షల రూపాయలకు బీహార్, గుజరాత్ తోలు అమ్ముకోవడం భారతదేశానికే చెడ్డ పేరన్నారు. వెంటనే వాళ్ళ మీద చర్యలు తీసుకొని నిజాయితీతో నీటి పరీక్ష నిర్వహించాలని రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు కరుణాకర్, కార్తీక్ శ్రీకృష్ణ, సూర్య, లోకేష్, సాయి, రాము, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మిగిలిపోయిన ఇంటర్మీడియట్ సీట్లు వెంటనే భర్తీ చేయాలి

వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలి

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

గురుకులాల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

రాష్ట్రవ్యాప్తంగా బాలయోగి గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంటర్మీడియట్ సీట్లు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బాలయోగి గురుకుల పాఠశాల అధికారులు, ప్రిన్సిపాల్లతో గురువారం ఒంగోలులో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల లాల్లో మిగిలి పోయిన ఎంపీసీ, బైపీసీ సీట్లు వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గురుకులాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహాల్లో విద్యార్థులకు లభ్యమవుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని త్వరలోనే సోలార్ ద్వారా వేడి నీళ్ల సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బంగారు జీవితాలకు నిలయమైన గురుకులాల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోనని మంత్రి అన్నారు.





# ఎపిఈజెయు యూనియన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవనంలో శౌరీదాస్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

అందరివాడు మంచి మనసు కలిగిన వ్యక్తి ఆపదలో ఉండి సహాయము అడిగితే ముందుండి వారికి సహృదయంతో ఆదుకునే మనసున్న మనిషి. ముక్కు సూటి మనస్తత్వం కలిగిన వ్యక్తి. జర్నలిస్ట్ వృత్తిలో తనదైన శైలిలో గుర్తింపు పొంది జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని జర్నలిస్ట్ వృత్తి చెరగని ముద్రగా నిలిచిపోయాడు. ఈ రోజు ఎపిఈజెయు యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవనంలో జర్నలిస్ట్ సోదరులు శౌరి దాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ఆయనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకపాటి మాల్యాద్రి, ఏపీఈజేయు జిల్లా అధ్యక్షుడు శేషుబాబు, ఉపాధ్యక్షుడు ఉబ్బా అశోక్, మీడియా కెమెరా అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు షేక్ కాలేశావలి, సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాద్, కళాంజలి సుబ్బారావు, కిషోర్ బాబు, హరిబాబు, రామకృష్ణ, ప్రతాపరెడ్డి, వెస్ప రాఘవ, జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజలు పాతాళానికి తొక్కినా సిగ్గులేదా

మాజీ సిఎం జగన్‌పై మండిపడ్డ

టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 4)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ప్రజలు పాతాళానికి తొక్కినా సిగ్గు లేదా అని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష ప్రశ్నించారు. గురువారం సాయంత్రం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు. నెల్లూరు సెంట్రల్ జైలులో ఖాదీగా అనుభవిస్తున్న మాఫియా డాన్ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని సైకో జగన్ కలిసి తమ ముఖ్యమంత్రి వైఎస్ నారా చంద్రబాబునాయుడును విమర్శిచే స్థాయి కాదన్నారు. నువ్వు భయపడితే బయటపడే వారు ఎవరూ లేరన్నారు. తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి చంద్రబాబు ఆదేశాలతో నిదానంగా నడుస్తున్నామన్నారు. నీ లాగ రెచ్చగొట్టే చేష్టాలు మా చంద్రబాబు నాయుడు దగ్గర లేవన్నారు. నోరు అదుపులో పెట్టుకో పిచ్చి, సైకో జగన్ అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మన్యం వీరుడి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నెల్లూరు పోలీసులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 4)

శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయం నందు ఘన నివాళులర్పించారు అడిషనల్ యస్.పి.(అడ్మిన్), అడిషనల్ యస్.పి. ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు మన అల్లూరి అని కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన ధీరుడు చైతన్య జ్యోతి అల్లూరి అన్నారు. శ్రీ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో వెంకట రామరాజు, సూర్యనారాయణమ్మ అను దంపతులకు జన్మించారు. వీరు సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో అధిక ప్రావీణ్యం గలవారన్నారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలును చైతన్యపరిచి పోరాటానికి సిద్ధపరిచారన్నారు. నేడు వారి జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి మనస్సుమాంజలిలు అర్పించుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సీహెచ్ సౌజన్యతో పాటు, అడిషనల్ యస్.పి.(ఎ.ఆర్) శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ రామకృష్ణ రెడ్డి, ఎస్బీసీ-2 శ్రీ జాన్, ఆర్ఐ(వెల్ఫేర్) రాజా రావు, ఇతర అధికారులు, పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్స్, డి.సి.ఆర్.బి., సీసీసీ, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## జర్నలిస్ట్‌ల ఆధ్వర్యంలో కె శౌరి జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**
ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6గంటలకు ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవన్లో కె శౌరికి జర్నలిస్టులందరు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఇజెయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, యంసిఎ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పల్లపు శేషుకుమార్, ఆంధ్రకలం ఎడిటర్ ఇ శ్రీనివాసరావు, వి ఛానల్ రిపోర్టర్ కె సుబ్బారావు, ప్రతాప్, అశోక్, ఉదయ అక్షరం ఎడిటర్ కళాంజలి సుబ్బారావు, షణ్ముక వెలుగు పత్రిక ఉబ్బా అశోక్, న్యూస్ టైమ్ ఎడిటర్ సాయిస్‌రెడ్డి, నేటి ఆయుధం బ్యూరో యస్ కె కాలేషావలి, ప్రకాశం వాణి ఎడిటర్ పి ఏడుకొండలు, వజ్రాయుధం ఎడిటర్ యం రామకృష్ణ, మై కేబుల్ రిపోర్టర్ ఆచార్య, పి9 రిపోర్టర్ పి శివ, ఉషాకిరణాలు ఎడిటర్ యస్‌కె హుమయున్ బాషా, 99 రిపోర్టర్ బొడ్డు శ్రీనివాసరావు, కలంకౌంటర్ ఎడిటర్ డివియస్ రావు, వియస్‌యన్ ఛానల్ ఎడిటర్ రాఘువ, జెయంజె న్యూస్ రిపోర్టర్ విశ్వ, కళల దండోరా అంగలకుర్తి ప్రసాద్, హరి, ప్రసాద్, కిషోర్, తదితర జర్నలిస్టులు పాల్గొని శౌరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యం మిత్రుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన దేవుల సమైక్య నాయకులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 4)**
ఆరోగ్య మిత్ర, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగుల సమైక్య నాయకులు శుక్రవారం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 17 ఏళ్లగా ఆరోగ్యశ్రీ పథకంలో మిత్రులుగా పనిచేస్తున్నామని మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తించడం లేదన్నారు. ఎన్డీఏ ఓటమి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మాకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, హెచ్ఆర్సీ పాలసీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సీనియారిటీ ప్రకారం రాబోయే పిఆర్సిల ప్రాధాన్యత ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్య మిత్రులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ సింగంశెట్టి వెంకటేశ్వర్లు, వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నిషన్ టి నీళ్లబాబు, ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ సాగర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి





**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 4)**
అద్దంకి టౌన్ 2వ వార్డు వాసి గుత్తేదారు నాదెండ్ల రంగారావు మూడు రోజుల క్రితం కాలం చేయగా గురువారం వారి నివాసానికి వెళ్లి రంగారావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. ఆయన వెంట స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి మండలం నాగులపాడు గ్రామ వాస్తవ్యులు మంగమూరి సుబ్బారావు నిర్యాణంనకు హాజరై వారి చిత్రపటానికి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, తదితరులు, పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులన్నీ త్వరలోనే పునః ప్రారంభిస్తాం

- పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తాం
- నెల్లూరు, కడప లేఅవుట్ల అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు
- తణుకులో పరిమితికి మించి రూ.700 కోట్ల మేర టిడిఆర్ బాండ్లు జారీ
- నెల్లూరు, కడప లేఅవుట్ల అవకతవకలకు బాధ్యులపై చర్యలు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 4)**
రాష్ట్రంలో ఉన్న 20 పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులను మెరుగు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ మేరకు సంబంధిత సంస్థల అధికారులతో నేడు సమీక్ష నిర్వహించి వాటి ఆర్థిక స్థితిగతులు, మౌలిక వసతుల మెరుగుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయని, వీటిలో మండపేట మున్సిపాలిటీ మినహా మిగిలిన 122 పట్టణ స్థానిక సంస్థలు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో వస్తున్నాయని, ఇవి అన్నీ రాష్ట్ర విస్తీర్ణంలో 85 శాతం మేర విస్తరించి ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక సిఆర్డిఏ మరియు 20 పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నాయని, వాటి పరిధిలో ఉండే లేఅవుట్లలో విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, పార్కులు, మురుగునీటి పారుదల వ్యవస్థలు ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఆయా సంస్థల నిధులను కూడా గత ప్రభుత్వం డైవర్టు చేసి పలు రకాలుగా వినియోగించుకోవడం వల్ల లేఅవుట్లలో మౌలిక వసతులు మెరుగు కాకపోవడమే కాకుండా ఆయా సంస్థలు నిర్వీర్యం అయ్యే దశకు చేరుకున్నాయన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పట్టణాభివృద్ధి సంస్థల పునరుత్తేజానికి, పనితీరును మెరుగు పర్చే విధంగా పలు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. నెల్లూరు, కడప లేఅవుట్లలో అవకతవకలు జరిగినట్లుగా గుర్తించి విచారణా కమిటీని వేయడం జరిగిందని, ఆ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే అవకతవకలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా తణుకులో టిడిఆర్ బాండ్ల జారీలో పెద్ద ఎత్తున అవకతవకవలు జరిగాయని, నిజానికి రూ.36 కోట్ల విలువైన టిడిఆర్ బాండ్లను జారీ చేయాల్సి ఉండగా రూ.700 కోట్లకు పైబడి టిడిఆర్ బాండ్లను జారీచేయడం జరిగిందన్నారు. ఫలితంగా బాండ్లు కొన్న వారు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎం.ఐ.జి. గృహాల నిర్మాణ పనులు కూడా ఆర్థిక సమస్యల వల్ల వివిధ దశల్లో నిలిచిపోయాయని, ఈ సమస్యను కూడా పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు మురుగునీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,300 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. గత నెలాఖరు కల్లా ఆ ప్రాజక్టు అమలు గడువు కూడా ముగిసిందన్నారు. ఈ ప్రాజెక్టు క్రింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజెక్టు కాలపరిధిని పెంచాలని కోరుతూ ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు కు లేఖ వ్రాయడం జరిగిందన్నారు. అదే విధంగా లక్ష లోపు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత్-1,2ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయాంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరుగార్చిందన్నారు. అమృత-1 పథకం క్రింద చేపట్టిన పనులను అసంపూర్తి గా వదిలేయడం జరిగిందని , అమృత్-2 పథకం క్రింద ఎటు వంటి పనులను ప్రారంభించ కుండా వదిలేసిందన్నారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు మాసాలకు సంబందించి 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.500 కోట్లు వచ్చాయన్నారు. సెప్టెంబరు - మార్చి ఆరు మాసాలకు సంబందించి మరో రూ.550 కోట్లు, తదుపరి ఆరు మాసాలకు సంబందించి మరో రూ.550 కోట్లు వెరసి మొత్తం రూ.1100 కోట్లు వస్తే ఆ నిధులను కూడా పూర్తిగా మళ్లించి బిల్లులను కూడా సబ్మిట్ చేయకుండా వదిలేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దాదాపు 9 లక్షల టిడ్కో గృహాలను నిర్మించేందుకు తమ హయాంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటి నిర్మాణాలను కూడా అసంపూర్తిగా గత ప్రభుత్వం వదిలేయడం జరిగిందన్నారు. ఈ పథకాలు అన్నింటినీ పున : ప్రారంభించేందుకు త్వరలో తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు ఈ పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీ సీతా లాంబ 20వ వార్షికోత్సవంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్









**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 4)**
దర్శి పట్టణంలోని సందువారిపాలెంలో శ్రీ సీతా లాంబ ప్రతిష్టించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో దర్శి నియోజకవర్గ కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొని లక్ష్మి లలిత్ సాగర్ దంపతులు స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సందువారిపాలెం టిడిపి, జనసేన నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా అల్లూరి సీతారామరాజు





## జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 4)**
మన్యం వీరుడు, స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తోట కృష్ణవేణి అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావులు హాజరై అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తెగువ పోరాట పట్టిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వాతంత్రం నా జన్మ హక్కుని ఆచరణలో చూపిన మహనీయులు అల్లూరి సీతారామరాజు అని అటువంటి మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ నింపుకోవాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మాస్ నాయకత్వానికి నిలువెత్తు రూపం వంగవీటి రంగా గొట్టిపాటి లక్ష్మి

## ఆయన ఆశయస్ఫూర్తిని నిలబెట్టేందుకు మేమంతా సిద్ధం

## వంగవీటి జయంతి వేడుకలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 4)

మాస్ లీడర్ అనే మాటకి కట్ ఔట్ కట్టి నిలబెడితే దాని పేరే వంగవీటి మోహన రంగా అని రాజకీయాల్లో పెను సంచలనంగా నిలిచిన నాయకుడు ఆయనంటూ దరిశి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. గురువారం దర్శి పట్టణంలో వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా అభిమానులు ఏర్పాటుచేసిన వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు కార్యక్రమంలో వారు పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వంగవీటి రాధ కుటుంబంతో తమ కుటుంబానికెంతో అనుబంధం ఉందన్నారు. ఇటీవల తన ఎన్నికల ప్రచారంలో రంగా తనయుడు వంగవీటి రాధా హాజరైనట్లు గుర్తుచేశారు. యువత నాయకత్వాన్ని చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని అది సుఖానికైనా కష్టానికైనా వెనుకాడరాదని తెలియజేసిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని ఆమె అన్నారు. వంగవీటి మోహన్ రంగా ఒక సీఎం, పీఎం కాకున్నా రాష్ట్ర వ్యాప్తంగా విగ్రహాలు ఉన్న ఏకైక నేత, జైలు గోడల మధ్య నిలబడి ఇండియాలో శాసనసభ్యుడిగా గెలిచిన ఏకైక దమ్మున్న నాయకుడు వంగవీటి అని ఆమె గుర్తుచేశారు. పేదలు, బడు బలహీనవర్గాలకు అండగా నిలిచి బెజవాడ బెబ్బులిగా పేరొందిన వంగవీటి మోహన రంగా నాయకత్వ చరిత్ర మాలాంటి యువ రాజకీయవేత్తలకు పాఠంలాంటి దన్నారు. ఆయనేమీ కులాన్ని నమ్ముకున్న వ్యక్తి కాదుని తన గుణాన్ని నమ్ముకున్న వ్యక్తి కనుకే వంగవీటి మోహన రంగా చరిత్ర ఆదర్శనీయంగా మారిందన్నారు. వారి తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించినటువంటి మహానాయకుడు అని ఆమె అన్నారు. వంగవీటి మోహన రంగా చివరి కోరిక కాపులకు రాజ్యాధికారం దక్కాలి అని కోరుకున్నారు. వారి ఆశయాలు భావాలను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ బాబు ముందుకి తీసుకుని వెళ్తున్నారని వివరించారు. రాష్టంలో ఉన్న ప్రతి పేదోడి గుండెలో ఇంకా బ్రతికే ఉన్న వంగవీటి రంగా వ్యక్తి కాదు ఒక మహాశక్తిగా వారిని స్ఫూర్తిగా తీసుకుని దరిశి నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తులా శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నానని గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపరావు, దర్శి నగరపంచాయతీ ఛైర్మెన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని రంగా అభిమానులు, దర్శి కాపురాక్స్ టీమ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో...**

స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ సూచనల మేరకు దర్శి జనసేన పార్టీ కార్యాలయంలో జయతి వేడుకలు నిర్వహించారు. తొలుత రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు అచ్చునాల కోటి, కమతం కళ్యాణ్, జనసేన వీర మహిళ కాల్వ లక్ష్మి, ఐదు మండలాల జనసైనికులు, వంగవీటి అభిమానులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్‌లో బోరింగ్‌లకు మరమ్మతులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశాలు మేరకు 29వ డివిజన్‌లోని 7,8 లైన్లో 29 డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి ఆధ్వర్యంలో పాడైపోయిన బోరింగ్‌లను మరమ్మతులు చేయించారు. అనంతరం డివిజన్లోని ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాళ్లతో పాటు డివిజన్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని అద్దంకి బస్టాండ్ కూడాలి వద్ద ఉన్న కొణిజేటి రోశయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కొణిజేటి రోశయ్య సాధారణ కుటుంబంలో జన్మించి ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా పనిచేశారని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేకసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి కొనిజేటి రోశయ్యని తెలిపారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ నేడు ఒంగోలు నగరం నందు ఆయన జయంతి వేడుకలు నిర్వహించటం అభినందనీయమని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగరపార్టీ అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, బాపూజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తాతా చెంచయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి కోప్పరపూరి సురేష్, ట్రెజరర్ బచ్చు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు మిరియాల కృష్ణ, చక్క రాధాకృష్ణ, కూరపాటి ప్రకాష్, పల్లపోతు సురేష్, తూము రాజేష్, బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రిమ్స్ వైద్యులతో మాట్లాడి కృషి చేస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. పేదల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి బుజ్జి, పోగుల శివప్రసాద్ ఆధ్వర్యంలో రిమ్స్ వద్ద జరిగిన రక్తదాన శిబిరంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. ప్రాణదానం కంటే రక్తదానం మిన్ననే సూక్తితో వంగవీటి మోహన్ రంగ జయంతి సందర్భంగా కాపు సోదరులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 2000 మందికి ప్రతిరోజు వైద్య సేవలు అందే విధంగా గుండె జబ్బులతో సహా ఆపరేషన్లు కూడా చేయించడం జరిగిందని అదేవిధంగా మరల రిమ్స్‌లో మెరుగైన వైద్యశాల అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. వంగవీటి మోహన్ రంగ ఎప్పుడు ప్రజల్లో స్థిర స్థాయిగా నిలుస్తున్నారని అదేవిధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇరువురి కలియకతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని అందుకు అడుగులు పడుతున్నాయన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం కూడా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగరాజు రాంబాబు, బండారు మదన్, రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు, డాక్టర్ బాలాజీ నాయక్, రిమ్స్ వైద్య బృందం, రంగా అభిమానులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోలు పై భాగాన ఎల్ఈడి హెడ్‌లైట్‌లు తొలగించండి

### సింగరాయకొండ పోలీసులకు ప్రజల విన్నపం

### రోడ్డు ప్రమాదాలకు రాత్రి సమయంలో ప్రాణగండంగా మారుతున్న వైనం

### సింగరాయకొండ సిఐ, ఎస్ఐలు మీరైనా స్పందించండి

### మండల ప్రజల విన్నపం

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 4)



మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో తిరుగుతున్న ఆటో పై భాగాన ఎల్ఈడి ఓవర్ హెడ్లైట్లు బిగించుకొని డ్రైవర్ అతివేగముగా వాహనాన్ని తోలడం ఎదురొచ్చే వాహనం ద్విచక్ర వాహనం అనుకొని అవతల వాహనం దారుడు ప్రమాదాలకు గురి కావలసి వస్తుందని ప్రయాణికులు చెప్పుకుంటున్నారు. ఇటీవల కాలంలో సింగరాయకొండ నుంచి ఉల్లపాలెం రోడ్డు పొడవునా అక్కడక్కడ తరుచుగా రాత్రి సమయంలో పలువురు ఆటో డ్రైవర్లు తమ వాహనాలు నడుపుకుంటూ అందులో ప్రయాణికులను ఎక్కించుకొని ఓవర్ స్పీడ్‌తో ఆటో పై భాగాన సింగిల్ ఎల్ఈడి ఓవర్ హెడ్లైట్ బిగించుకుని ఆటో నడుపుతుంటాడు ఎదురొచ్చే వాహన దారుడికి అర్థం కాక ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని అవతల వాహనం నడిపే డ్రైవర్ బిక్కుబిక్కుమంటూ చేసేది ఏమీ లేక రోడ్డు ప్రక్కన బండి ఆపుకొని అవతల బండి వెళ్ళిపోయిన తర్వాత తన వాహనాన్ని నలుపుకుంటూ ప్రయాణం సాగించవలసిన దుస్థితి ఈ రోడ్డు మీదే ఉంది. ఇదేవిధంగా బింగినపల్లి రోడ్డు పాకల శానంపూడి సింగరాయకొండ టౌన్ కలికివాయి గ్రామపంచాయతీలలో ఎక్కువ సంఖ్యలో పలువురు ఆటో డ్రైవర్లు ఆటో పై భాగాన ఓవర్ హెడ్ ఎల్ఈడి బల్బ్ బిగించుకొని విచ్చలవిడిగా, వాహనం నడుపుతుంటారు. ప్రయాణికులు ఎన్నిసార్లు ఆటో డ్రైవర్లకు మొరపెట్టుకొని విన్నపించి పై సమస్య పట్ల వివరించి చెప్పినా ప్రయోజనం మాత్రం శూన్యం దీనికి తోడు డ్రైవర్ కి రెండు పక్కల ఇద్దరు వ్యక్తులు కూర్చుంటారు. టేబు రికార్డు బాక్సులు అమర్చి వాటి ద్వారా వచ్చే సౌండ్ ఆటో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలు ప్రాణాలు కాపాడగలిగే సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి మండల పరిధిలోని ప్రతి ఆటో పై భాగాన ఉన్న ఎల్ఈడి ఓవర్ హెడ్ సింగిల్ బల్బు అమర్చి ఉన్న ఆ స్థానంలో వెంటనే ప్రభుత్వ రవాణా శాఖ రూల్స్‌కు పోలీస్ రూల్స్ కి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆటో డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగనాథ్ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ వెంటనే స్పందించి ఆటో పై భాగాన ఉన్న ఓవర్ హెడ్లైట్లను వెంటనే తొలగించాలని మండల ప్రజలు సింగరాయకొండ పోలీస్ యంత్రాంగాన్ని కోరుకుంటున్నారు.

# మంత్రి గొట్టిపాటిని కలిసిన నేతలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఆంధ్రరాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని వెలగపూడి సచివాలయంలో రాష్ట్రం అధ్యక్షులు చౌటపల్లి రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ టంగా సాంబశివరావు, ఇతర నాయకులు శ్రీనివాసరావు, ప్రసాద్, రమేష్, సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సమస్యలపై చర్చించారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ సమస్త అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసేందుకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.